


# మనం

తూర్పు, పశ్చిమ, కృష్ణాజిల్లాలు

సోమవారం 28-10-2024

4 పేజీలు



## బూత్ స్థాయి నుండి టిడిపిని బలోపేతం చేయండి

### మాజీ మంత్రి ఆచంట ఎమ్మెల్యే టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ



పోడూరు అక్టోబర్ 27 మనం న్యూస్ : గ్రామాల్లో బూత్ స్థాయి నుండి టిడిపిని బలోపేతం చేసేందుకు సభ్యత్వ నమోదు వేగవంతం చేయాలని మాజీ మంత్రి ఎమ్మెల్యే టిడిపి పోలిట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ అన్నారు పోడూరు మండలం పోడూరులో ఆచంట నియోజకవర్గం ముఖ్య నాయకుల బూత్ ఇన్చార్జులు లతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో పితాని సత్యనారాయణ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు సభ్యత్వ నమోదు చేసే కార్యకర్తలకుఎన్నడూ లేని విధంగా ప్రమాదంలో మరణించిన వారికి 2 లక్షల నుండి 5 లక్షల వరకు ఇన్సూరెన్స్ కల్పిస్తూ తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు నిర్ణయం తీసుకున్నారని అన్నారు అంతేకా కుండా సాధారణ మరణాలకు పదివేల రూపాయలు ఇచ్చే విధంగా తెలుగుదేశం పార్టీ ఎమ్మెల్యేలు చంద్రబాబును కోరడం జరిగిందని దానికి అంగీకరించారని అన్నారు. సాధారణ సభ్యత్వాలు వంద రూపాయలు జీవిత కాలపు సభ్యత్వం లక్ష రూపాయలు వివరాలను ట్యాబ్ ద్వారా సెల్ఫోన్లో బూత్ కన్వీనర్లు వారి సహాయకులుగా ఉన్న పదిమంది వేగంగా నమోదు చేయాలని కోరారు. ఎన్డీఏ ప్రభుత్వం కూటమిలో బిజెపి జనసేన టిడిపి పార్టీలు ఉన్నాయని బిజెపి జనసేనకు కూటమి మిత్రత్వానికి నష్టం వాటిల్లకుండా సభ్యత్వ నమోదు చేయాలని కోరారు. గ్రామ టిడిపి పార్టీ, మండల టిడిపి నాయకులు ఎప్పటికప్పుడు సభ్యత్వ నమోదును పూర్తే ఎలా సమిష్టి కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ ఆచంట నియోజకవర్గం పరిశీలకులు రుద్రరాజు వెంకటరామరాజు, ఆచంట జడ్పిటిసి ఉప్పలపాటి సురేష్ బాబు, తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గొట్టుముక్కల సూర్యనారాయణ రాజు, కేత మీరయ్య, తమనంపూడి శ్రీనివాసరెడ్డి, వెలిచేటి బాబు రాజేంద్రప్రసాద్, రమేష్ రాజు , గణపతి నీటి రాంబాబు. తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి సహాయ సహాయ నిధి కింద రూ. 3.20 లక్షల

### చెక్కులను పంపిణీ చేసిన రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు



పాలకొల్లు, అక్టోబర్ 27, మనం ప్రతినిధి:నిరుపేదలైన 11 మందికి ముఖ్యమంత్రి సహాయ సహాయ నిధి కింద రూ. 3.20 లక్షల చెక్కులను రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు పంపిణీ చేశారు ఆదివారం పాలకొల్లు మంత్రి కార్యాలయంలో నిరుపేదలైన 11 మందికి ముఖ్యమంత్రి సహాయ సహాయ నిధి కింద రూ. 3.20 లక్షల చెక్కులను రాష్ట్ర జల వనరుల శాఖ మంత్రి నిమ్మల రామానాయుడు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఎన్డీఏ ప్రజా ప్రభుత్వంలో నిరుపేదలైన రోగుల వైద్యానికి పెద్దపీట వేస్తున్నామన్నారు. గత ప్రభుత్వం కోట్లాది రూపాయలు ఆరోగ్యశ్రీ బిల్లులు చెల్లించకుండా ఎగ్గొట్టిందన్నారు.ప్రైవేట్ ఆస్పత్రిలో వైద్యం చేయించు కున్న పేదలు, మధ్యతరగతి వర్గాలకు బిల్లుల చెల్లించవద్దని గత ప్రభుత్వం మానవత్వం కూడా లేకుండా మెమో ఇచ్చారని అన్నారు. గత ఐదేళ్ల పాలనలో ఆరోగ్యశ్రీ కార్డు ఉన్న పేదలు మధ్య తరగతి వర్గాలు వైద్యానికి డబ్బులు చెల్లించాల్సి వచ్చేదన్నారు.రాష్ట్రాన్ని కష్టాలు నష్టాల్లో నుంచి బయట పడేయాలని ముఖ్యమంత్రి చంద్రబాబు అహర్నిశలు కష్టపడు తున్నారని మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో టౌన్ నాయకులు పెచ్చేట్టి బాబు,జీవి, కర్నెని గౌరునాయుడు, మహమ్మద్ జానీ, అల్లం తాతాజీ, మామిడిశెట్టి పెద్దిరాజు, ముచ్చర్ల శ్రీనివాస్, చింత సత్తిబాబు,బీరక ప్రసాద్, కోడి విజయభాస్కర్,రాయి ప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

# ధన దాహంతో తల్లిని, చెల్లిని కోర్టుకిడ్చిన

# గత ప్రభుత్వ అధినేత రాజకీయాల్లో ఉండే అర్హత లేదు

## గత ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం సున్నా.

## రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి డాక్టరు నిమ్మల రామానాయుడు...

ఆ య్ రా



పాలకొల్లు, అక్టోబర్ 27, మనం ప్రతినిధి:ఆదివారం పాలకొల్లు మండలం ఆగర్తి పాలెం, ఆగ్రరు గ్రామాల్లో రూ 1 కోటి 13 లక్షల విలువైన అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేశారు. ముందుగా మంత్రికి గ్రామస్తులు ఘన స్వాగతం పలికి,పూలమాలలతో ముంచెత్తారు.ఈ సందర్భంగా మంత్రి రామానాయుడు మాట్లాడుతూ ధన దాహానికి తల్లిని,చెల్లిని కోర్టుకీడ్చిన గత ప్రభుత్వ అధినేత ప్రజాస్వామ్యంలో,రాజకీయాల్లో ఉండే అర్హత లేదని రాష్ట్ర జలవనరుల శాఖ మంత్రి రామానాయుడు అన్నారు. తల్లి పట్ల గౌరవం,చెల్లిని ప్రేమించడం మన దేశ సంస్కృతి అని, అటువంటివి ఏమీలేని ఆయనకు అనుబంధం ఆప్యాయత వంటివి లేవన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో అభివృద్ధి, సంక్షేమం సున్నా అని మంత్రి తెలిపారు.గత ఐదేళ్ల పాలనలో ఇసుక, లిక్కర్, గనులు, విలువైన భూముల ద్వారా ఎనిమిది లక్షల కోట్ల ఆస్తి అక్రమంగా అర్జించారన్నారు. రూ 14 లక్షల కోట్ల అప్పుతో రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను చిన్నాభిన్నం చేస్తే నేడు ఎన్డీఏ ప్రభుత్వం అభివృద్ధి సంక్షేమంతో ముందుకు వెళుతుందన్నారు.చంద్రబాబు ఎన్నికల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకునేలా ఫించ్చన్ సొమ్ము పెంపు, డీఎస్సీ, అన్న క్యాంటీన్, ఇన్పుట్ సబ్సిడీ గా హెక్టార్ కు 25 వేలు వంటివి అమలు చేశారన్నారు. వచ్చే సంక్రాంతి లోపు ప్రతి పల్లెలో అభివృద్ధి కనిపించేలా ఎన్డీఏ ప్రభుత్వం 4500 కోట్లు ఖర్చు చేస్తుందని అన్నారు. గత జగన్ ఐదేళ్ల పాలనలో గ్రామపంచాయతీల్లో చిల్లి గవ్వలేక కనీసం ముగ్గు చల్లెందుకు,చెత్త ఎత్తేందుకు, ఫిల్టర్ బెడ్ లో ఇసుక మార్పిడి వంటి పనులు నోచుకోలేదని అన్నారు.పంచాయతీ సర్పంచులు బిక్షాటన చేసుకునే స్థితికి దిగజార్చుగా నేటి ప్రభుత్వం తల ఎత్తుకునేలా గౌరవం తీసుకొచ్చిందన్నారు.ఆగర్తిపాలెం గ్రామంలో 98 లక్షలతో నేరుగా సురక్షిత మంచినీరు సరఫరా, 30 లక్షలతో సిమెంట్ రహదారులు, ఆగరులో లక్షలతో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టినట్లు మంత్రి రామానాయుడు తెలిపారు. ఈ కార్యక్రమాల్లో తహాశీల్దారు వై.దుర్గా కిషోర్,ఎంపీడీవో ఉమామహేశ్వరరావు,హౌసింగు డీఈ త్రిమూర్తులు, హౌసింగ్ ఏఈ శ్రీనివాస్, పంచాయతీ రాజ్ డిఇ స్వామి, ఏఈ వి. శ్యాంబాబు, ఆర్డబ్ల్యూఎస్ డీఈ శ్రీనివాసు, ఆర్డబ్ల్యూఎస్ ఏఈ రమణ, శ్రీనివాస్, మూర్తి బాబు సర్పంచి కావలి సూర్య, కుమారి కోడి విజయభాస్కర్, పాముల రజిని కుమార్, రాయి ప్రసాద్, చల్లబోయిన సహదేవుడు, రాచమల్ల మీరయ్య, అందెకోటి వీరభద్రం బిజెపి నాయకులు వెంకటరమణ నన్నుపోయిన సత్యనారాయణ, నున్నబోయిన ప్రసాదు, మేడిది జాన్ డేవిడ్ రాజు, శ్రీ రెడ్డి బాబులు, విపత్తి చిరంజీవి రావు,ఉంగరాల నరసింహా రావు,గిడుగు కిరణ్, కోరవాసు, దేవరపల్లి రామకృష్ణ, కలిదిండి శ్రీనివాసరాజు, అర్జున్ రాజు రాచమల్ల మీరయ్య, కాకిలేటి రామారావు, పంచగళ్ల సైమన్, చింతాడ సత్యనారాయణ. తదితరులు పాల్గొన్నారు.





## అందరికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా ఆసుపత్రుల యాజమాన్యాలు కృషి చేయాలని తెలిపిన మంత్రి కందుల దుర్గేష్

నిడదవోలు అక్టోబర్ 27 మనం న్యూస్ :రాజమహేంద్రవరంలో మెడిసేఫ్ ఎమర్జెన్సీ అండ్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ ని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక, సినిమాటోగ్రఫీ మంత్రివర్యులు కందుల దుర్గేష్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అందరికి వైద్యం అందుబాటులో ఉండే విధంగా ఆసుపత్రుల యాజమాన్యాలు కృషి చేయాలని సూచించారు.క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించిన మంత్రి కందుల దుర్గేష్అదేవిధంగా రాజమహేంద్రవరంలో %ఆ్రా% గ్రౌండ్స్ నందు రాజమండ్రి ట్రోఫీ క్రికెట్ లీగ్-2024 విజేతలు %ఆ్రా%-లెవన్స్ మరియు రన్నర్స్ కలెక్టర్-లెవన్స్ కి ట్రోఫీ ని మంత్రి కందుల దుర్గేష్ అందించారు.. ఈ సందర్భంగా ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను మంత్రి అభినందించారు. క్రీడాకారులు జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించాలని సూచించారు.అనంతరం దానవైపేట నందు వోగ్ స్టోర్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. వ్యాపారం దిగ్విజయంగా సాగాలని మంత్రి కందుల దుర్గేష్ ప్రార్థించారు. ఈ సందర్భంగా యాజమాన్యం మంత్రి దుర్గేష్ ను శాలువాతో ఘనంగా సత్కరించారు.రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని గుబ్బలమ్మ వారిని ప్రార్థించిన మంత్రి కందుల దుర్గేష్ మధ్యాహ్నం నిడదవోలు నియోజకవర్గం నిడదవోలు రూరల్ మండలంలోని గోపవరం గ్రామంలో శ్రీశ్రీశ్రీ గుబ్బలమ్మ అమ్మ వారి అన్న సమారాధన కార్యక్రమంలో మంత్రి దుర్గేష్ పాల్గొన్నారు. భక్తులకు స్వయంగా భోజనం వడ్డించారు.. అమ్మవారి ఆశీస్సులు భక్తులపై ఉండాలని మంత్రి కాంక్షించారు.. రాష్ట్రం అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని కోరుకున్నారు.

## 2024 మెగా డీఎస్సీలో ఆదివాసులకు అన్యాయం చేస్తే సహించేది లేదు

**ఆదివాసి సంక్షేమ పరిషత్ సహాయ కార్యదర్శి పండు జగదీష్**

**ఐటిడిఏ వద్ద జరిగే మహాధర్నకు ఆదివాసులు తరలిరావాలని పిలుపు..**



పోలవరం,అక్టోబర్ 27 (మనం న్యూస్): 2024 మెగా డీఎస్సీలో ఆదివాసులకు అన్యాయం చేస్తే సహించేది లేదని ఆదివాసి సంక్షేమ పరిషత్ మండల సహాయ కార్యదర్శి పండు జగదీష్ డిమాండ్ చేశారు.ఆదివారం పోలవరం నియోజకవర్గం పండువారి గూడెంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ ఆధ్వర్యంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి ఎన్నికల ప్రచారంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి వస్తే ఆదివాసులకు ప్రత్యేక జీవో తీసుకువచ్చి చట్టబద్ధత కల్పిస్తామని హామీ ఇచ్చారని అన్నారు. ఇచ్చిన హామీ ప్రకారం 2024 మెగా డీఎస్సీ నోటిఫికేషన్ ముందే ఆదివాసి ప్రాంతంలో ప్రత్యేక డిఎస్సి నోటిఫికేషన్ ఇచ్చి ఆదివాసీ ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని కోరారు. ఉద్యమ కార్యచరణ లో భాగంగా అక్టోబర్ 30 తేదీన ఐటిడిఏ కెఆర్ పురం నందు జరిగే మహాధర్నకు ఆదివాసి విద్యార్థులు, మహిళలు, ఆదివాసులు భారీగా తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మెడికల్ మరియు హెల్త్ ఎంప్లాయిస్ అసోసియేషన్ జిల్లా నాయకులు పండు చిన్న బాబు , ఆదివాసి నాయకులు పండు చిరంజీవి , ఆదివాసీ సంక్షేమ పరిషత్ మండల కార్యవర్గ సభ్యులు పండు రాజేంద్ర , ఆదివాసి నిరుద్యోగ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## కవిరత్న బీవీవీకి ఘన సత్కారము



అమలాపురం అక్టోబర్ 27 మనం న్యూస్ యానం నకు చెందిన కవిసంధ్య మాసపత్రిక స్వర్ణోత్సవ కార్యక్రమాల్లో భాగంగా యానం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో అమలాపురానికి చెందిన కవి, రచయిత, కళాకారుడు డాక్టర్ బి వి వి సత్యనారాయణకు ఘన సత్కారం లభించింది .కవి సంధ్య మాసపత్రిక వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ శిఖామణి, అధ్యక్షులు దాట్ల దేవదానం రాజు ,మధునాపంతులు సత్యనారాయణ, బొళ్ళోజు బాబా, మార్ని జానకిరాం చౌదరి, వంటి ప్రముఖుల చేతుల మీదుగా, హైదరాబాద్ నుండి విచ్చేసిన ప్రత్యేక ఆహ్వానితురాలు ప్రముఖ రచయిత్రి డాక్టర్ మృణాళిని చేతుల మీదగా కవి సత్కారము జరిగింది.ఆదివారం యానాంలో జరిగిన కవితలను కార్యక్రమంలో కవిరత్న డా. బివివి సత్యనారాయణ చదివిన "పంజరంలో శాంతి కపోతం" కవితకు విశేష స్పందన లభించింది .ఈ కార్యక్రమంలో సినీ రచయిత కొండూరి రామరాజు, కొల్లాటి పెద్దిరాజు, మోకా రత్నరాజు, జనమిత్ర పత్రిక వ్యవస్థాపకులు విష్ణుమూర్తి మున్నగువారు కవి బీవీవీని అభినందించారు.

## అనుమతులు లేకుండా బాణాసంచా విక్రయాలు చేస్తే కఠిన చర్యలు

**సి ఐ పి వెంకటేశ్వర్లు**



జగ్గయ్యపేట అక్టోబర్ 27 మనం న్యూస్ప్రజల క్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని రాబోయే దీపావళిని ప్రజలందరూ సంతోషంగా జరుపుకోవాలి అని జగ్గయ్యపేట సీఐ వెంకటేశ్వర్లు అన్నారు.అనుమతులు లేకుండా బాణాసంచ దుకాణాలను ఏర్పాటు చేస్తే ప్రేలుడు పదార్థాల చట్టం ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని సీఐ వెంకటేశ్వర్లు హెచ్చరించారు. దీపావళి టపాసుల షాపుల ఏర్పాటు స్థలాలను అధి కారులతో కలిసి సిఐ పి వెంకటేశ్వర్లు పరిశీలించారు .ఈ సందర్భంగా సీఐ వెంకటేశ్వర్లు మాట్లాడుతూ మండలం పరిధి లోని ఆయా గ్రామాలలో ఎలాంటి అనుమతులు లేకుండా బాణాసంచ దుకాణాలు ఏర్పాటు చేసిన, సరైన భద్రతా ప్రమాణాలు లేకుండా దుకాణాలు ఏర్పాటు చేసి విక్రయాలు జరిపిన వారిపై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరుగుతుందని దీపావళిని పురస్కరించుకుని బాణాసంచా తయారీ, విక్రయదారులపై ప్రత్యేకంగా నిఘా ఏర్పాటు చేయడం జరిగిందని, నిబంధనలకు విరుద్ధంగా ఎవరైనా విక్రయాలు జరిపితే చట్టప్రకారం వారిపై చర్యలు తీసుకుంటామని అన్నారు. ఈకార్యక్రమంలో చిల్లకల్లు ఎస్ఐ సూర్య శ్రీనివాస్, ఫైర్ ఆఫీసర్, బాణ సంచ దుకాణాల నిర్వాహకులు పాల్గొన్నారు.

## జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను సమక్షంలో పార్టీలోకి కొనసాగుతున్న చేరికలు



జగ్గయ్యపేట అక్టోబర్ 27 మనం న్యూస్ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీఅధ్యక్షులు సామినేని ఉదయభాను సమక్షంలో పలువురు జనసేన పార్టీలో చేరారు. ఆదివారం పట్టణంలోని సామినేని నివాసంలో జరిగిన ఓ ప్రత్యేక కార్యక్రమంలో జగ్గయ్యపేట నియోజకవర్గానికి చెందిన పెనుగంచిప్రోలు మాజీ సహకార సొసైటీ చైర్మన్ నల్లపునేని వెంకట నారాయణ , నందిగామ మండలం గోళ్ళమూడి మాజీ సహకార సొసైటీ చైర్మన్ కొల్లూరి ఉమామహేశ్వరరావు పోచంపల్లి గ్రామానికి చెందిన మండల ఎస్సి సెల్ నాయకులు మరియు మాజీ వ్యవసాయ మార్కెట్ యార్డు డైరెక్టర్ ఇరుగు రవీంద్ర వైయస్ఆర్ కాంగ్రెస్ పార్టీ కి రాజీనామా చేసి జనసేన పార్టీలో చేరారు. ఈ సందర్భంగా వారికి జనసేన పార్టీ కండువా కప్పి సాదరంగా ఆహ్వానించి జగ్గయ్యపేట నియోజకవర్గంలో క్షేత్ర స్థాయిలో జనసేన పార్టీని బలోపేతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మాదాల వీరయ్య చౌదరి , ప్రముఖ న్యాయవాది సామినేని రాము తదితర జనసేన నేతలు పాల్గొన్నారు.

## తెలుగుదేశం పార్టీ రాజకీయాలద కోసం కాక కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తుంది

**సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**



జగ్గయ్యపేట అక్టోబర్ 27 మనం న్యూస్తెలుగుదేశం పార్టీ రాజకీయాల కోసం కాకుండా కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తుందని ఎమ్మెల్యే శ్రీరామ్ రాజగోపాల్ అన్నారు.పెనుగంచిప్రోలు మండలం, అనిగండ్లపాడు గ్రామంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య అధ్యక్షతన జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత నమోదు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొన్నారు.ముందుగా దివంగత నేత నందమూరి తారక రామారావు విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య మాట్లాడుతూతెలుగుదేశం పార్టీ రాజకీయాల కోసమే కాకుండా కార్యకర్తల సంక్షేమం కోసం పనిచేస్తుందని, అందులో భాగంగానే దేశంలో ఎక్కడా ఏ రాజకీయ పార్టీ తీసుకోలేని నిర్ణయంతోకష్టపడిన కార్యకర్త కుటుంబాలను ఆదుకోవడం కోసం 100 రూపాయలతో సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టిందని తెలిపారు.ప్రతి టీడీపీ కార్యకర్త విధిగా 100 రూపాయలతో కట్టి సభ్యత్వం నమోదు చేసుకుంటే 5 లక్షల రూపాయల భీమా వర్తిస్తుందని, అలాగే మట్టి ఖర్చులకు 10 వేల రూపాయలు తెలుగుదేశం పార్టీ ఇచ్చేలా తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేష్ ముందు చూపుతో ఆలోచించి ఇలాంటి నిర్ణయాలు తీసుకోవడం హర్షించదగిన విషయమన్నారు.ఈ కార్యక్రమంలో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు చింతల సీతారామయ్య, ఎంపీటీసీ పొందూరి విజయలక్ష్మి మరియు వివిధ హోదాలలో ఉన్న గ్రామ తెలుగుదేశం పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# తెలుగుదేశం పార్టీ శాశ్వత సభ్యత్వం అందుకున్న ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు నెట్టెం రఘురాం

- **నెట్టెం రఘురాం కు శాశ్వత సభ్యత్వం అందించిన ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్**





జగ్గయ్యపేట అక్టోబర్ 27 మనం న్యూస్తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా చిల్లకల్లు లో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మాజీ మంత్రి నెట్టెం రఘురాం కు శాశ్వత సభ్యత్వాన్ని ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్ అందజేశారు.తెలుగుదేశం పార్టీ అధినేత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుపిలుపు మేరకు పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో భాగంగా ఆదివారం చిల్లకల్లు లో జరిగిన తెలుగుదేశం పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు మాజీ మంత్రి నెట్టెం శ్రీ రఘురామ్ కి పార్టీ శాశ్వత సభ్యత్వం ను శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మండల పార్టీ అధ్యక్షులు కట్ట వెంకట నరసింహారావులు అందజేశారు.ఈ సందర్భంగా నెట్టెం శ్రీ రఘురామ్ దేశం నేతలు రావూరి విశ్వనాథం ముత్తినేని అశోక్ అల్లూరి రమేష్ లకు పార్టీ సభ్యత్వాన్ని అందజేశారు.ఈ సందర్భంగా నెట్టెం శ్రీ రఘురామ్ మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ ఆవిర్భావంతో తెలుగు జాతికి ప్రపంచవ్యాప్తంగా ఒక గుర్తింపు తీసుకువచ్చింది నందమూరి తారక రామారావు అని తెలుగుదేశం పార్టీ సభ్యత్వం రుసుము ఒక రూపాయి నుంచి ఆరంభమై నేడు 100 రూపాయలకు చేరింది అని టిడిపి మెంబర్ షిప్ తీసుకోవడం సమాజంలో ఒక గౌరవం, గుర్తింపుగా మారింది అని వంద రూపాయలతో సభ్యత్వం తీసుకుంటే ..ఐదు లక్షల ప్రమాద బీమా, విద్య, వైద్య, ఉపాధి సహాయం అందిస్తుంది తెలుగుదేశం పార్టీ అని వాట్సప్, టెలిగ్రామ్, తెలుగుదేశం పార్టీ వెబ్సైట్ ద్వారా కూడా సభ్యత్వాన్ని పొందవచ్చు అని రఘురామ్ అన్నారు.శాసనసభ్యులు శ్రీరామ్ రాజగోపాల్ తాతయ్య మాట్లాడుతూ కార్యకర్తలను నాయకులుగా తీర్చిదిద్దేందుకు శిక్షణ ఇచ్చింది తెలుగుదేశం పార్టీ అని, కార్యకర్తల సంక్షేమానికి కృషి చేస్తోన్న ఏకైక పార్టీ తెలుగుదేశం పార్టీ అని తాతయ్య అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నేతలు కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు పెద్ద సంఖ్యలో కార్యకర్తలు సభ్యత్వ నమోదు చేయించుకున్నారు.

# జగనన్నని సీఎం చేసుకోవడం లక్ష్యంగా సోషల్ మీడియా సైనికులు పనిచేయాలి



**నియోజకవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు**



జగ్గయ్యపేట అక్టోబర్ 27 మనం న్యూస్జగనన్న ని సీఎం చేసుకోవటమే లక్ష్యంగా సోషల్ మీడియా సైనికులు కృషి చేయాలని జగ్గయ్య పేట నియోజకవర్గ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీసమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు అన్నారు.జగ్గయ్యపేట పట్టణంలో మార్కెట్ యార్డు ఎదురుగా ఉన్న విజ్ఞాన్ స్కూల్ నందు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా ఆత్మీయ సమావేశం నిర్వహించారు.ఈ సోషల్ మీడియా సమావేశంలో నియోజవర్గ సమన్వయకర్త తన్నీరు నాగేశ్వరరావు, రాష్ట్ర వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా వింగ్ ఆర్గనైజింగ్ ప్రెసిడెంట్ దొడ్డా అంజిరెడ్డి, ఎన్టీఆర్ జిల్లా సోషల్ మీడియా కన్వీనర్ పడిగపాటి చైతన్య రెడ్డి, రాష్ట్ర కార్యదర్శి ఇంటూరి రాజగోపాల్ (చిన్న) ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా తన్నీరు నాగేశ్వరరావు మాట్లాడుతూ సోషల్ మీడియా సైనికులు పాత్ర మరవలేనిదని, నేడు రాష్ట్రంలో టిడిపి దుష్ట చతుష్టయం,పచ్చ మీడియా దుష్ప్రచారాన్ని వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా సభ్యులే తిప్పి కొట్టాలని అన్నారు, టిడిపి ఇచ్చిన వాగ్దానాలు నెరవేర్చకుండా కప్పిపుచ్చుకునే క్రమంలో వాస్తవాలను సోషల్ మీడియా వేదికగా రాష్ట్ర ప్రజలకు తెలియజేయాలని అన్నారు. వైఎస్ఆర్సిపి సోషల్ మీడియా సోల్జర్స్ కు అండగా ఉంటానని, మీ మీద తప్పుడు కేసులు పెట్టిన మీకు న్యాయం జరిగే వరకూ మీ వెంట నేనుంటానని, ఇంటూరి చిన్నా,నేనైనా ఇద్దరం మీకోసం మేము పోరాడతామని, వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు కైనా తిరుగులేని శక్తి అవుతుందని, రాబోయే రోజుల్లో తప్పకుండా గెలుస్తామని, మీరందరూ కలిసికట్టుగా పనిచేసి మన పార్టీ పూర్వ వైభవం తీసుకురావడానికి భాగస్వామ్యం అవ్వాలని తన్నీరు నాగేశ్వరరావు కోరారు.అలాగే దీపావళి తర్వాత జగ్గయ్యపేట పట్టణంలో పార్టీ ఆఫీస్ ప్రారంభోత్సవం జరుగుతుందని ఈ ప్రారంభోత్సవాన్ని మన వైయస్సార్ కుటుంబసభ్యులు, నాయకులు కార్యకర్తలతో అంగరంగ వైభవంగా జరుపుకుందామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ ఛైర్మన్ హాఫీజున్నీసా - ఫిరోజ్ ఖాన్, మాజీ పట్టణ పార్టీ అధ్యక్షుడు చౌదవరపు జగదీష్, పెనుగంచిప్రోలు ఎంపీపీ మార్కపుడి గాంధీ, వత్సవాయి జడ్పిటిసి ఏసుపోగు దేవమని, జగ్గయ్యపేటలో మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్ గౌడ్, విజయవాడ కనకదుర్గమ్మ అమ్మవారి దేవస్థాన డైరెక్టర్ నంబూరి రవి, సర్పంచ్ పాపినేని వెంకటేశ్వరరావు, మాజీ రాష్ట్ర ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి కన్నమాల శ్యామ్యూల్, మాజీ సొసైటీ అధ్యక్షులు చింతకుంట్ల వెంకటరెడ్డి, జిల్లా చేనేత విభాగ అధ్యక్షులు పెంటి శ్రీనివాసరావు,బద్దూ నాయక్, నియోజకవర్గ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ సోషల్ మీడియా సైనికులు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ వివిధ అనుబంధ విభాగాల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# సస్పెన్షన్ ఉద్యోగులు తిరిగి విధుల్లోకి

- **విచారణ జరక్కుండానే నియామకాలు**
- **సహకార శాఖ అధికారుల తీరుపై రైతులు ఆగ్రహం**




గొల్లప్రోలు,మనం న్యూస్ గొల్లప్రోలు విశాల సహకార పరపతి సంఘంలో(సొసైటీ) ఉద్యోగులను ఎందుకు సస్పెండ్ చేశారో...నెల రోజులు కూడా గడవకుండానే మళ్లీ విధుల్లోకి ఎందుకు చేర్చుకున్నారో అర్థం కాక రైతులు సతమతమవుతున్నారు. ఉద్యోగుల సస్పెన్షన్ తో సొసైటీ పూర్తిగా ప్రక్షాళన అవుతుందని భావించిన రైతులకు సహకార శాఖ అధికారుల నిర్వాకంతో అర్థం కాని పరిస్థితి ఏర్పడింది.గొల్లప్రోలు సొసైటీలో పనిచేస్తున్న మహిళా ఉద్యోగి పై వేధింపుల ఫిర్యాదును మొదట్లో సీరియస్ గా తీసుకున్న ఆశాఖ ఉన్నతాధికారులు సొసైటీలో పనిచేస్తున్న ముగ్గురు ఉద్యోగులపై వేటు వేసి సంచలన నిర్ణయం తీసుకున్నారు. ఉద్యోగులపై సహకార శాఖ ఉన్నతాధికారులు చేపట్టిన కఠిన చర్యలతో రైతులతో పాటు స్థానికులు కూడా హర్షం వ్యక్తం చేశారు. ధాన్యం కొనుగోలు కేంద్రాల పేరుతో కొంతమంది ఉద్యోగులు గడిచిన కొన్ని సంవత్సరాలుగా సొసైటీ లో చేసిన లక్షలాది రూపాయల అవినీతి బయటపడుతుందని భావించినప్పటికీ తదనంతరం జరిగిన పరిణామాలతో సహకార శాఖ ఉన్నతాధికారి తీరిపై రైతుల తీవ్ర విస్మయం వ్యక్తం చేస్తున్నారు. ఎటువంటి విచారణ చేపట్టకుండానే సస్పెండ్ అయిన ఉద్యోగులకు నిబంధనలకు విరుద్ధంగా గొల్లప్రోలు సొసైటీలోనే పోస్టింగ్ ఇచ్చి కొనసాగించడంపై రైతుల నుండి పలు అనుమానాలు వ్యక్తం అవుతున్నాయి. ముడుపులు భారీగా ముట్టడంతో సస్పెండ్ చేసి రెండు వారాలు కూడా గడవకుండానే ఉద్యోగులపై సస్పెండ్ ఎత్తివేసి విచారణ తుస్సుమనిపించారన్న ఆరోపణలు సర్వత్ర వినిపిస్తున్నాయి.సహకార శాఖ ఉన్నతాధికారి చర్యలపై మొదట్లో ప్రశంసలు కురిపించిన రైతులు తదనంతరం జరిగిన పరిణామాలతో తీవ్రంగా మండిపడుతున్నారు.

- **పరిమితికి మించి సిబ్బంది**

గొల్లప్రోలు సొసైటీలో పరిమితికి మించి ఉద్యోగులను నియమించడంపై సర్వత్ర విమర్శలు వ్యక్తం అవుతున్నాయి.ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఉండవలసిన వారి కంటే ఎక్కువ మంది ఉద్యోగులను ఎలా నియమిస్తారని రైతులు ప్రశ్నిస్తున్నారు.2019 తర్వాత నియామకమైన ఉద్యోగులను తొలగించాలని ప్రభుత్వం నుండి స్పష్టమైన ఆదేశాలు ఉన్నప్పటికీ అటువంటి వారిని నిబంధనలకు విరుద్ధంగా సొసైటీలలో కొనసాగించడం ఎంతవరకు సమంజసం అన్న ప్రశ్నలు వినిపిస్తున్నాయి.అధికంగా ఉద్యోగులు ఉండడంతో వీరికి వేతనాలుగా వేలాది రూపాయలు ఇవ్వడం ద్వారా సొసైటీ ఆదాయానికి గండి కొడుతున్నారని రైతులు విమర్శిస్తున్నారు. అలాగే గొల్లప్రోలు సొసైటీలో ఒక సీనియర్ సొసైటీ ఉద్యోగి ఆదాయానికి మించి కోట్లాది రూపాయలు అక్రమ ఆస్తులు సంపాదించినా సంబంధిత అధికారులు విచారణ చేపట్టకపోవడంపై రైతులు మండిపడుతున్నారు. సొసైటీ అధికారి,సిబ్బంది పైన సహకార శాఖ ఉన్నతాధికారులు పూర్తిస్థాయిలో విచారణ చేపట్టి తగు చర్యలు తీసుకోవాలని రైతులు డిమాండ్ చేస్తున్నారు.

## సుబ్రమణ్య స్వామి ఆలయ నిర్మాణానికి 20,000 ఆర్థిక సహాయం అందించిన కొత్త కొండబాబు



**ఆలయ కమిటీ సభ్యులకు ఎమ్మెల్యే జ్యోతుల నెహ్రూ చేతులమీదుగా అందజేత**

జగ్గంపేట అక్టోబర్ 27: మనంన్యూస్. కాకినాడ జిల్లా జగ్గంపేట నియోజకవర్గం జగ్గంపేట. జగ్గంపేట మండలం సీతానగరంలో నిర్మాణం అవుతున్న సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి ఆలయ నిర్మాణానికి రాష్ట్ర వాణిజ్య విభాగం అధికార ప్రతినిధి జగ్గంపేట ఆర్యవైశ్య సేవా సంఘం అధ్యక్షులు కొత్త వెంకటేశ్వరరావు (కొండబాబు) 20000 రూపాయలు ఆర్థిక సహాయాన్ని జగ్గంపేటకాపుకళ్యాణ మండపంవద్ద శాసనసభ్యులు జ్యోతుల నెహ్రూ చేతుల మీదుగా ఆలయ కమిటీ సభ్యులు కుదప సురేష్, సింగం ఫణీంద్ర, సందల శివ లకు అందించారు. ఎమ్మెల్యే నెహ్రూ చేతుల మీదుగా ఆహ్వాన పత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ సభ్యులు మాట్లాడుతూ నవంబర్ 17వ తేదీ జగ్గంపేట మండలం సీతానగరంలో సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వారి విగ్రహా ప్రతిష్ట మహోత్సవం జరుగుతుందని ఆలయ నిర్మాణంలో కొత్త కొండబాబు 20వేల రూపాయలు విరాళం అందించి తోడ్పాటుని ఇచ్చారని నవంబర్ 17వ తేదీ 11 గంటల నుండి మహా అన్నదాన కార్యక్రమం కూడా నిర్వహించబడుతుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మారిశెట్టి భద్రం, రేఖ బుల్లి రాజు, తోలేటి సూర్యనారాయణ, ఉప్పలపాటి బుల్లబులు, ఉదయ భాస్కర్ చౌదరి, నీలం చక్రధర్ జ్యోతుల నెహ్రూ ఫౌండేషన్ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## నేడు మలికిపురం లో జిల్లా స్థాయి స్పందన కార్యక్రమం

అమలాపురం అక్టోబర్ 27 మనం ప్రతినిధి ప్రజా సమస్యల పరిష్కార వేదిక 10 గంటల నుంచి మల్కి పురం మండల పరిషత్ అభివృద్ధి అధికారి వారి కార్యాలయంలో మండల స్థాయి ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్యక్ర మం నిర్వహిం చడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ మహేష్ కుమార్ ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు అమలా పురం రెవిన్యూ డివిజన్ అధికారులు మల్కిపురం ఎంపీడీవో కార్యాల యంలో పాల్గొనాలని ఆయన ఆ ప్రకటనలో తెలిపారు. జిల్లా కలెక్టర్ ఆర్ మహేష్ కుమార్ వారు కూడా మల్కిపురం ఎంపీడీవో కార్యాలయం లో ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక కార్య క్రమంలో పాల్గొంటారని తెలిపారు కావున మండల పరిధి లోని అర్జీదారులు ఈ విష యాన్ని గమనించి తమ సమస్యలను డివిజన్ స్థాయి అధికారుల దృష్టికి తీసుకువచ్చి తగు పరి ష్కార మార్గాలు పొందా లని ఆయన ఆ ప్రకటన లో విజ్ఞప్తి చేశారు.జిల్లా స్థాయి ప్రజా సమస్యల పరిష్కార వేదిక (మీకోసం) కార్యక్రమం ఈనెల 28 వ తేదీ సోమవారం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా కలెక్టరేట్ లోని గోదావరి భవన్ నందు ఉదయం 10 గంటల నుంచి యధా విధిగా జిల్లా జాయింట్ కలెక్టర్ టి నిషా%శీ%తి నిర్వహిస్తారని కలెక్టరేట్ అధికారులు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు అర్జీదారులు తమ సమస్యలను జిల్లా యంత్రాంగం దృష్టికి తీసుకువచ్చి పరిష్కార మార్గాలు పొందాలని వారు ఆ ప్రకటనలో విజ్ఞప్తి చేశారు

## సోమవారం ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా వినతుల స్వీకరణ

**జిల్లా ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా**

విజయవాడ అక్టోబర్ 27 మనం ప్రతినిధిఈ నెల 28వ తేదీ సోమవారం కలెక్టరేట్ లోని పింగళి వెంకయ్య సమావేశ మందిరంలో ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం)కార్యక్రమం ద్వారా ప్రజల నుండి వినతులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ డా. నిధి మీనా ఒక ప్రకటనలో తెలిపారుప్రభుత్వ ఆదేశాల మేరకు ప్రజా సమస్యల పరిష్కారానికి పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టమ్ (పీజీఆర్ఎస్) ద్వారా చేపట్టనున్నట్టు తెలిపారు. కలెక్టరేట్, డివిజన్, మునిసిపల్, మండల కేంద్రాల్లో సంబంధిత అధికారులు ప్రజలకు అందుబాటులో ఉండి అర్జీలు స్వీకరిస్తారన్నారు. జిల్లా కేంద్రంతో పాటు, డివిజన్, మండల కేంద్రాలు, మునిసిపల్ కార్యాలయాల్లో కూడా ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవెన్స్ రెడ్రెస్సల్ సిస్టం) కార్యక్రమం జరుగుతుందని, ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఇంచార్జ్ కలెక్టర్ డా. నిధి మీనా ఆ ప్రకటనలో కోరారు.

## జిల్లా ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులుగా మాడుగుల రామస్వామి



నందిగామ అక్టోబర్ 27 మనం న్యూస్ .నందిగామ పట్టణంలో ఒక ప్రైవేట్ హోటల్లో ఆదివారం ఉదయం ఆంధ్రప్రదేశ్ ఎస్సీ- ఎస్టీ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు దేవరపల్లి సురేష్ బాబు మీడియాతో మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా అసోసియేషన్ అధ్యక్షులుగా నందిగామ కు చెందిన వెటర్నరీ ఉద్యోగి మాడుగుల రామస్వామిని నియమితులయ్యారని తెలిపారు. ఈ సందర్భంగా రామస్వామి మాట్లాడుతూ ఎన్టీఆర్ జిల్లా ఎంప్లాయిస్ యూనియన్ అధ్యక్షుడిగా అప్పగించిన బాధ్యతను రాష్ట్రస్థాయి నాయకులను అనుసరించి ఎన్టీఆర్ జిల్లాలో అసోసియేషన్ బలోపేతానికి పూర్తిస్థాయి నిర్మాణం చేసి మండల స్థాయి కార్యక్రమాలు చేపట్టి అసోసియేషన్ బాధ్యతలును సక్రమంగా నిర్వహిస్తానని అని తెలిపారు.

## 29 న మెంటర్ అండ్ మెంటి ఆత్మీయ సమ్మేళనం

విజయవాడ అక్టోబర్ 27 మనం న్యూస్ . భారతీయ యువ శక్తీ ట్రస్టు - హెచ్ డి ఎఫ్ సి బ్యాంకు పరివర్తన్ ఆధ్వర్యంలో ఈ నెల 29 వ తేది అనగా మంగళవారం విజయవాడ లోని కొత్త పేట కే టి రోడ్డు ఎదురుగా శ్రీనివాస్ మహల్ నందు గల కాకరపర్తి భావన్నారాయ (కే బి ఎన్ కాలేజీ ) నందు ఆత్మీయ సమావేశం నిర్వహించడం జరుగుతుందని బి వై ఎస్ టి విజయవాడ టీం సభ్యులు ఒక ప్రకటన లో తెలిపారు. ఈ సమావేశం లో జాతీయ స్థాయి బ్యాంక్ మేనేజర్ లు, వివిధ స్వచ్ఛంద, సంస్థలు, వివిధ డిగ్రీ, పీ జీ కాలేజీ ల మెంటర్స్ హాజరు కావడం జరుగుతుందనీ తెలిపారు. ముఖ్య అతిధి గా జిల్లా పరిశ్రమ ల శాఖ జనరల్ మేజర్, పంచాయతి రాజ్ శాఖ గ్రూప్ 1 అధికారులు, సెంట్రల్ బ్యాంక్ రీజినల్ హెడ్ హాజరు కానున్నారనీ. తెలిపారు. యువత ఉద్యోగ అన్వేషణ నుండి. అవకాశాలు ఉద్యోగ అవకాకాలు. కల్పించే సృష్ట కర్తలుగా ( ఉపాధి కల్పన కర్తలు గా) తీర్చి దిద్దడం ట్రస్టు ముఖ్య ఉద్దేశమని ప్రాజెక్ట్ హెడ్ రజనీకాంత్, క్లస్టర్ హెడ్ డి.అమర్ చంద్ తెలిపారు మరిన్ని వివరాలు కొరకు 8297261757(గోపాల్ ), 8522919878(రవి తేజ ) లను సంప్రదించవచ్చునని టీం సభ్యులు తెలిపారు

## వారెవ్వా.. రాజమండ్రి గోదావరి తీరంలో ఫ్లోటింగ్ రెస్టారెంట్



తూర్పుగోదావరి జిల్లా రాజమండ్రి గోదావరి తీరంలో బోట్ ఫ్లోటింగ్ రెస్టారెంట్ ప్రారంభించారు పర్యాటక మంత్రి కదులు దుర్గేష్, ఎమ్మెల్యే ఆదిరెడ్డి వాసు, ఎమ్మెల్యే బత్తుల. ప్రతి రోజూ మధ్యాహ్నం, సాయంత్రం దాదాపు 300 నుంచి 400 మంది వరకు కూడా టూరిస్టులు బోటులో ప్రయాణం చేయొచ్చు. ఇతర రాష్ట్రాల నుంచి వచ్చే టూరిస్టులతో పాటు రాజమండ్రి చుట్టుపక్కలున్న వారు కూడా గోదావరి మధ్యలో ఉన్న ఆహ్లాదకరమైన వాతావరణంలో ఈ ఫ్లోటింగ్ రెస్టారెంట్‌ను ఏర్పాటు చేశారు. శాఖాహారం, మాంసాహారంతో పాటు గోదావరి రుచులను కుటుంబ సమేతంగా సేదతీరుతూ ఎంజాయ్ చేయొచ్చని నిర్వాహకులు చెప్తున్నారు. బయట రెస్టారెంట్‌లో ఏ రకంగా సెటప్ ఉంటుందో దానికి మించి ఈ బోట్ రెస్టారెంట్ ఉంటుందంటున్నారు. ఈ ఫ్లోటింగ్? రెస్టారెంట్? కిట్టీ పార్టీలు, బర్త్ డే ఈవెంట్స్ నిర్వహించుకునేందుకు సైతం అనువుగా ఉంటుందని యాజమాన్యం తెలిపింది.టూరిజం హబ్‌గా రాజమహేంద్రవరం ఒక్కొక్కటిగా అడుగులేస్తుందన్నారు మంత్రి కందుల దుర్గేష్. గతంలో ఎక్కడా పర్యాటక అభివృద్ధి కనిపించలేదని.. ప్రతిపక్షాలను తిట్టడమే పనిగా టూరిజం మంత్రి పెట్టుకున్నారన్నారు. పర్యాటకానికి సీఎం చంద్రబాబు పెద్దపీట వేస్తున్నారని.. గోదావరి జిల్లాలో ఆధ్యాత్మిక దేవాలయాలపై ఒక కమిటీ కూడా వేశారన్నారు. ఇప్పటికే ఆరు పుణ్యక్షేత్రాలకు రాజమండ్రి నుండి ఆధ్యాత్మిక బస్సులు ప్రారంభించామన్నారు. వచ్చే నెలలో పిచ్చుక లంకలో రిస్టార్స్‌పై ఒబెరాయ్ సంస్థతో మరోసారి చర్చించబోతున్నామన్నారు.

## గున్నేపల్లిలో జాతీయ కాపు సంఘం సమావేశం ముఖ్య అతిధిగా విచ్చేసిన మురళీకృష్ణ నాయుడు





కాట్రేనికోన అక్టోబర్ 27 మనం న్యూస్ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అధికారంలోకి రావడానికి నూరుశాతం కృషి చేసిన కాపులకు సంపూర్ణ న్యాయం చేయడానికి ప్రభుత్వం కృషి చేయాలని జాతీయ కాపు సంఘం అధ్యక్షులు కర్ణ మురళీకృష్ణ నాయుడు ప్రభుత్వం ను డిమాండ్ చేశారు మండలం పరిధిలో ని సి.హెచ్.గున్నేపల్లి గ్రామంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో మురళీకృష్ణ నాయుడు ముఖ్య అతిధిగా విచ్చేసారు . ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ఎన్నికల ముందర హామీ ఇచ్చిన విధంగా కాపులకు ఉద్యోగాల కల్పనలో 5శాతం రిజర్వేషన్లు,కాపులు అభివృద్ధి కోసం ఏర్పాటు చేసే కాపు కార్పోరేషన్ రూ.15000 కోట్ల కేటాయింపు చేయాలని ప్రభుత్వం ను కోరారు ఎపిలో 125 నియోజకవర్గాల్లో గెలుపు,ఓటములును నిర్దేశించే స్థితిలో కాపులు ఉన్నారని, రానున్న రోజుల్లో పవన్ కళ్యాణ్ ను ముఖ్యమంత్రిని చేసేందుకు కృషి చేస్తామని అయన తెలిపారు రాష్ట్రంలో సన్నకారు, చిన్నకారు,కౌలు రైతులు గా ఎక్కువ శాతం ఉన్న కాపులను ఆదుకునేందుకు ప్రభుత్వం దృష్టిపెట్టాలని, కాపులు సమస్యలు పరిష్కారానికి సంఘం కృషి చేస్తుందని మురళీకృష్ణ నాయుడు తెలిపారు ఈ సమావేశంలో రాష్ట్ర రైతు విభాగం అధ్యక్షుడు బసవ చిన్న బాబు, సంఘం రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు వెంకటలక్ష్మి, జిల్లా అధ్యక్షుడు గొలకోటి వెంకటరెడ్డి, ఇతర నాయకులు తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట



**-ఎపిఎంఎఫ్ జిల్లా మహాసభలో అమలాపురం ఎమ్మెల్యే ఆనందరావు**

అమలాపురం, అక్టోబర్ 27 మనం ప్రతినిధి జర్నలిస్టుల సంక్షేమానికి కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని అమలాపురం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు పేర్కొన్నారు ఆంధ్రప్రదేశ్ మీడియా ఫెడరేషన్ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ప్రథమ మహాసభ ఆదివారం నాడు అమలాపురం కిమ్స్ మెడికల్ కళాశాల కాన్ఫరెన్స్ హాలులో జరిగింది. ఈ మహాసభకు ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే ఆనందరావు హాజరై మాట్లాడారు. గతంలో టిడిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నపుడే దివంగత మాజీ ఎమ్మెల్యే డాక్టర్ మెట్ల సత్యనారాయణరావు అమలాపురంలో ప్రెస్ క్లబ్ భవనానికి స్థలం ఇచ్చారని, జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇచ్చారని ఆయన గుర్తు చేశారు. పని చేసే ప్రతి జర్నలిస్టుకు అక్రిడేషన్ ఇప్పించేందుకు కృషి చేస్తానని చెప్పారు. గతంలో ఇళ్ళ స్థలాలు పొందని జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇస్తామని చెప్పారు. కనీస వేతనం, ఉద్యోగ భద్రత లేకుండా పని చేస్తున్న జర్నలిస్టులకు వైద్యపరమైన అవసరాలు, ఇతర రాయితీల కోసం ప్రభుత్వంతో సంప్రదిస్తామని చెప్పారు. జర్నలిస్టులు వృత్తి నిర్వహణలో నిష్పక్షపాతంగా వ్యవహరించాలని, నిబద్ధతతో వృత్తిని నిర్వహించాలని కోరారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగంలో ప్రసాదించిన హక్కులను సద్వినియోగం చేసుకుని సమాజ అభ్యున్నతికి పాటు పడాలని కోరారు. తగిన ఆధారాలతో, నిజాయితీతో వార్తలు అందించే జర్నలిస్టులు ఎల్లప్పుడూ ధైర్యంగా ముందడుగు వేయవచ్చునని ఆనందరావు చెప్పారు. జర్నలిజంలోకి ఒక పార్టీ పత్రిక ప్రవేశించిన తరువాత మీడియా విలువలు దెబ్బతిన్నాయని, ప్రత్యర్థులతో బురద జల్లడమే ఆ మీడియా పనిగా పెట్టుకుందని ఆయన విమర్శించారు. శాసనమండలి సభ్యులు బొమ్మి ఇజ్రాయిల్ మాట్లాడుతూ వచ్చే శీతాకాల సమావేశాలలో జర్నలిస్టుల సమస్యలను మండలి దృష్టికి తీసుకు వస్తానని చెప్పారు. జర్నలిస్టుల సంక్షేమానికి రాజకీయాలకు అతీతంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఆయన అన్నారు. శాసనమండలి మాజీ ఛైర్మన్, టిడిపి పొలిట్ బ్యూరో సభ్యులు రెడ్డి సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ జర్నలిస్టుల రక్షణ కోసం ఒక ప్రత్యేక చట్టం అవసరమని అన్నారు. ఎపిఎంఎఫ్ ఈ అంశాన్ని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల దృష్టికి తీసుకు వెళ్లాలని, టిడిపి పొలిట్ బ్యూరోలో ఈ అంశాన్ని ప్రస్తావించి చట్ట సాధనకు కృషి చేస్తానని చెప్పారు. అసమానతలు లేని సమాజ నిర్మాణానికి జర్నలిస్టుల సహకారం ఎంతైనా అవసరమని ఆయన అన్నారు. మహాసభకు అధ్యక్షత వహించిన ఎపిఎంఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి. ఢిల్లీబాబు రెడ్డి మాట్లాడుతూ జర్నలిస్టుల సమస్యల పరిష్కారం కోసం, సంక్షేమం కోసం తాము చేస్తున్న కృషిని వివరించారు. జర్నలిస్టులందరికీ అక్రిడిటేషన్లు, ఇళ్ల స్థలాలు, ఆరోగ్య బీమా కార్డుల సాధనకు కృషి చేస్తామని చెప్పారు. ఇప్పటికే ఈ దిశగా సమాచార శాఖ మంత్రి పార్థసారధి, ఐ అండ్ పిఆర్ డైరెక్టర్ హిమాన్ష శుక్లాలతో చర్చించామని చెప్పారు.జిల్లా బిజెపి అధ్యక్షులు యాళ్ళ దొరబాబు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు జర్నలిస్టుల సంక్షేమానికి చర్యలు చేపడుతున్నాయని చెప్పారు. జర్నలిస్టులపై దాడులు చేసే వారిని కఠినంగా శిక్షిస్తామని ఇటీవల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ చేసిన ప్రకటనను ఆయన గుర్తు చేశారు. ఇండియన్ జర్నలిస్ట్స్ యూనియన్ జాతీయ ఉపాధ్యక్షులు చెల్లుబోయిన శ్రీనివాస్ మాట్లాడుతూ జర్నలిస్టులకు రాయితీతో రైల్వే ప్రయాణ పాసుల పునరుద్ధరణకు, జాతీయ రహదారులపై టోల్ ఛార్జీల మినహాయింపునకు ఐజెయు చేస్తున్న కృషిని వివరించారు. ఈ సభలో అమలాపురం మున్సిపల్ ఛైర్ పర్సన్ రెడ్డి సత్య నాగేంద్ర మణి, టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శులు మెట్ల రమణబాబు, పెచ్చెట్టి చంద్రమౌళి, నామన రాంబాబు, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మోకా వెంకట సుబ్బారావు, టిడిపి వాణిజ్య విభాగం రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి బోళ్ళ వెంకటరమణ, మాజీ ఎంపిపి బొర్రా ఈశ్వరరావు, జిల్లా తెలుగుయువత అధ్యక్షులు చిలువూరి సతీష్ రాజు, రాజోలు నియోజకవర్గ టిడిపి నాయకులు రుద్రరాజు రామలింగరాజు, జనసేన నాయకులు కంచిపల్లి సత్యనారాయణ (అబ్బులు), టిడిపి మీడియా కోఆర్డినేటర్ బోళ్ళ సతీష్ బాబు ప్రసంగించారు. అనంతరం ఎపిఎంఎఫ్ నెల్లూరు జిల్లా అధ్యక్షులు మల్లికార్జున్ రిటర్నింగ్ అధికారిగా వ్యవహరించి జిల్లా కమిటీ ఎన్నికలు నిర్వహించారు.



### ఎపిఎంఎఫ్ జిల్లా కార్యవర్గం

డాక్టర్ బిఆర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా ఎపిఎంఎఫ్ అధ్యక్షునిగా గుబ్బల రాము (మహా న్యూస్-రామచంద్రపురం), కార్యదర్శిగా కుంపట్ల బాబి(99 టివి- అమలాపురం), కోశాధికారిగా దొమ్మేటి శ్రీనివాస్ (ఐ న్యూస్- రాజోలు), ఉపాధ్యక్షులుగా అయితాబత్తుల రాజశేఖర్(తెలుగురాష్ట్రం- అమలాపురం), మట్టపర్తి రవీంద్రనాథ్(విశాలాంధ్ర- కాట్రేనికోన), సహాయ కార్యదర్శులుగా చెరుకూరి లక్ష్మణస్వామి నాయుడు (ఆంధ్రజ్యోతి- అల్లవరం), కురుపూడి వెంకట్రావు (360 న్యూస్- మండపేట) ఎన్నికయ్యారు. కార్యవర్గ సభ్యులుగా వై. శ్రీనివాసరావు (హెచ్ఎంటివి- రామచంద్రపురం), మట్టపర్తి హరికృష్ణ (ఆర్ టివి- ముమ్మిడివరం), వి. దుర్గారావు (గోదావరి- ఐ.పోలవరం), భూపతి శ్రీనివాసరావు (బహుజన9 టివి- మామిడికుదురు), దార్ల బాబు (రైతుస్టార్ ఛానల్- రామచంద్రపురం), కెబివి సత్యనారాయణ (విశ్వంవాయిస్- కొత్తపేట), నామాల వెంకటేశ్వరరావు (10 టివి- కొత్తపేట), తాటికాయల నాగ ధనరాజు (వార్త- పి. గన్నవరం), చింతపల్లి రత్నం (పెన్ పవర్- అమలాపురం), ఇళ్ళ శ్రీనాగరాజు (డి5 న్యూస్- రామచంద్రపురం) ఎన్నికయ్యారు.

### ఎలక్ట్రానిక్ మీడియా అసోసియేషన్ కార్యవర్గం

ఎపిఎంఎఫ్ అనుబంధంగా ఉన్న ఆంధ్రప్రదేశ్ ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా గుత్తుల శ్రీనివాస్ (వి5 న్యూస్- ఉమ్మడి తూర్పుగోదావరి), ఉపాధ్యక్షులుగా బసవా బలరామ్ (సివిఆర్ న్యూస్- ముమ్మిడివరం), మట్టపర్తి జానకిరామయ్య (మాస్టర్ కీ న్యూస్-కొత్తపేట), కార్యదర్శిగా దంగేటి శ్రీనివాస్ (వై.ఎన్.సి న్యూస్- అమలాపురం), సహాయ కార్యదర్శులుగా తోట జయరామారావు (ఎస్.ఎల్.టి న్యూస్- ముమ్మిడివరం), కనకాల శ్రీనివాసరావు (కెసిసి- రామచంద్రపురం), కోశాధికారిగా ఎన్.కె.ఎన్.ఎస్.పి. ఆచార్యులు (99 టివి- ముమ్మిడివరం), కార్యవర్గ సభ్యులుగా భీమవరపు సూర్యరాజు (డివి9- ముమ్మిడివరం), బొరుసు వెంకటరత్నం (99 టివి- పి. గన్నవరం), ఎస్.కె. చిన్న దుర్గబాబు (బి.ఆర్.కె. న్యూస్- పి.గన్నవరం), గుబ్బల ప్రసాద్ (బి.ఆర్.కె. న్యూస్- రాజోలు), బొమ్మిడి హరిబాబు (విజేత న్యూస్- అమలాపురం), కారుపల్లి శ్రీనివాస్ (విజేత న్యూస్- రాజోలు) ఎన్నికయ్యారు.

### చిన్నపత్రికల కార్యవర్గం

ఎపిఎంఎఫ్ అనుబంధమైన స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షునిగా కోన సత్యనారాయణ (గోదావరి- అంబాజీపేట), ఉపాధ్యక్షులుగా ఎన్. నారాయణరావు (గళమ్- అమలాపురం), కార్యదర్శిగా దడాల త్రిమూర్తులు (అఖండ భూమి- అమలాపురం), సహాయ కార్యదర్శిగా జి.ఎన్.వి.ఎస్. నారాయణ(వైజాగ్ ఎక్స్‌ప్రెస్- పి. గన్నవరం), కోశాధికారిగా వివి నరసింహారావు (మెట్రో వాయిస్- అమలాపురం) ఎన్నికయ్యారు.

## తిరుపతికి వరుస బాంబు బెదిరింపులు తాజాగా ఎయిర్‌పోర్ట్‌కు




టెంపుల్ సిటీలో ఆకతాయిలు రెచ్చిపోతున్నారు. వరుస బాంబు బెదిరింపులతో ప్రజలను బెంబేలెత్తిస్తున్నారు. తిరుపతి విమానాశ్రయానికి బాంబు బెదిరింపు ఈమెయిల్ పంపాడు అగంతకుడు. బెదిరింపు ఈ-మెయిల్‌పై పోలీసులకు ఫిర్యాదు చేశారు ఎయిర్ పోర్ట్ అథారిటీ అధికారులు. ఈమెయిల్ ఆధారంగా నిందితుడిని పట్టుకునేందుకు అధికారులు బృందాలను ఏర్పాటు చేశారు.అంతకుముందు తిరుపతిలోని హోటల్స్‌కు బాంబు బెదిరింపు కాల్స్ చేశారు అగంతులు. బాంబు పెట్టామంటూ ఈ-మెయిల్స్ పంపారు. దీంతో అప్రమత్తమైన పోలీసులు నగరంలో ప్రతీ హోటల్‌ను తనిఖీ చేశారు. అవి ఫేక్ కాల్స్‌గా నిర్ధారించారు.కేటీ రోడ్డులోని ఆలయాల్లో బాంబు పెట్టామని శనివారం బెదిరింపు కాల్స్ రావడంతో పోలీసులు అప్రమత్తమయ్యారు. అన్నిఆలయాలను డాగ్ స్క్వాడ్స్‌తో తనిఖీ చేశారు. అటు ముందు జాగ్రత్తగా తిరుపతితో పాటు తిరుమల వెళ్లే మార్గాల్లోనూ తనిఖీలు ముమ్మరం చేశారు పోలీసులు. బాంబు బెదిరింపుల నేపథ్యంలో ప్రతీ రెండు రోజులకు ఒకసారి తిరుపతిలోని అన్నిహోటల్స్, జనసంచార ప్రదేశాల్లో తనిఖీలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు.తిరుపతిలో వరుసగా బాంబు బెదిరింపు రావడంతో భక్తులు భయాందోళనకు గురవుతున్నారు. దీంతో బెదిరింపులకు పాల్పడుతున్నవారిపై పోలీసులు ఫోకస్ చేశారు. త్వరలోనే నిందితుల ఆటకట్టిస్తామంటున్నారు